జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 20 జనవరి 2026 పేజీలు : 14






2 లో..

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

# ప్రభుత్వ వైద్యంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీలు



2

# గ్రామాభివృద్ధికి సర్పంచ్‌లే కీలకం

- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి)**

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్?ల పాత్ర కీలకమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు గ్రామ పంచాయతీ పాలన, విధులు,



అభివృద్ధిపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, ప్రభుత్వ పథకాల అమలుపై సర్పంచ్?లు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన సర్పంచ్?లు పాల్గొన్నారు.



అధినాయకుడి రాకతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్..! 5

మహిళల సాధికారతకు కాంగ్రెస్

# ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

హాలియా మున్సిపాలిటీలో రూ.1,10 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ

2





# జిల్లాలో గవర్నర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి):**

త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హుజూర్ నగర్ ముగ్ధమ్ నగర్ లో 126 కోట్ల రూపాయలతో 100 ఎకరాలలో నిర్మించనున్న అగ్రికల్చర్ కాలేజికీ, కోదాడలో నవోదయ స్కూల్ కు శంకుస్థాపన సందర్భంగా, మట్టపల్లి దేవాలయం సందర్శన సందర్భంగా జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్ నందు ఎస్పీ కె.నర్సింహతో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో గవర్నర్ పర్యటన జిల్లాలో ఉన్నందున అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. హెలిపాడ్, త్రాగునీరు, శానిటేషన్, దేవాలయం అలంకరణ, ...మిగతా 2లో

# శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**నార్కట్ పల్లి, జనవరి 19 ( ప్రజా జ్యోతి ):**

సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో ఈనెల 23 నుండి వరకు జరగబోవు బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఆలయ చైర్మన్ వారాల రమేష్, పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఆలయ ఈవో మోహన్ బాబు, చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, గడుసు శశిధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తగా సత్యనారాయణ

**నార్కట్ పల్లి, జనవరి 19 ( ప్రజాజ్యోతి):**



సుప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన పాలకవర్గ సభ్యునిగా ( ధర్మకర్తగా ) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రధాన అనుచరులు ప్రజ్ఞా పురం)సత్యనారాయణ నియమితులయ్యారు. దేవస్థానం ధర్మ కర్తగా నియమకం పట్ల సత్యనారాయణ హర్షం వ్యక్తం చేస్తూ తనని ధర్మకర్తగా నియమించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు సత్యనారాయణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సాక్షాత్తు ఆ పరమశివుని సేవలో భాగస్వామిని కావడం తన పూర్వజన్మ సుకృతం అని సత్యనారాయణ మీడియా సమావేశంలో తెలిపారు.

## ప్రభుత్వ వైద్యంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

**– జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీలు**




**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం భూదాన్ పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, డాక్టర్లు, సిబ్బంది సమయానికి విధులకు హాజరుకావాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల చెకప్?లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బు వృథా చేయవద్దని సూచించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

## హాలియా మున్సిపాలిటీలో రూ.1,10 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల పంపిణీ



**హాలియా,జనవరి19(ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తెలిపారు.ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా సోమవారం హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో జరిగిన






కార్యక్రమంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు రూ.1.10 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని ఇందులో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,రూ.500 లకే గ్యాస్ సిలిండర్,గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కు ఉచిత విద్యుత్ తోపాటు త్వరలోనే మహిళలకు రూ.2500 ల పథకాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన వెంటనే ఇట్టి పథకాన్ని అమలు చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృతనిచ్చేయంతో ఉందని గత 2004 నుండి 2014 వరకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించిన ఘనత తమ పార్టీదన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్రవ్యాప్తంగా 3.50 లక్షల సంఘాలకు ఇందిరా క్రాంతి పథకం ద్వారా రూ.305 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించిందని వివరించారు.నల్లగొండ జిల్లాకు రూ.66 కోట్ల రూపాయలు ఇస్తే అందులో నాగార్జునసాగర్ నియోజకవర్గలోని మహిళా సంఘాలకు రూ.13 కోట్ల రూపాయలను తీసుకువచ్చామని తెలిపారు.గడిచిన పంచాయతీ ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 195 గ్రామపంచాయతీలకు గాను165 గ్రామపంచాయతీలో తమ అభ్యర్థుల గెలుపు కోసం సహకరించిన మహిళా మణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం కార్యకర్తలకు కృషి చేయాలని ఎటువంటి భేషజాలకు పోకుండా గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో ఉన్న లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి అనంతరం మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహశీల్దార్ రఘు,ఎంపీడీవో సుజాత,కమిషనర్ రామదుర్గారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, చింతల చంద్రారెడ్డి,యడవెల్లి నరేందర్ రెడ్డి,రాజా ప్రసాద్, కాల్సాని చంద్రశేఖర్,మర్ల చంద్రారెడ్డి,వెంపటి శ్రీను,చెరుపల్లి ముత్యాలు,మెప్మా టిఎంసి పద్మ, కుందూరు రాజేందర్ రెడ్డి,చల్లా మట్టా రెడ్డి,పాంపాటి శ్రీనివాస్, మేరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

# జిల్లాలో గవర్నర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(మొదటి పేజీ తరువాయి)

ప్రోటోకాల్ విధులు, స్టాల్స్ ఏర్పాటు,ఆహ్వాన పత్రికలు, సౌండ్ సిస్టం,అధికారులకు సిబ్బందికి పాసులు, శిలాఫలకాలు మొదలగు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ సమిష్టి కృషితో పనిచేసి గవర్నర్ పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ




కె.నరసింహ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, వెహికల్ పాసులు, తమ శాఖకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిపిఓ యాదగిరి, ఇన్చార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష, జిల్లా వైద్యాధికారి పి.వెంకటరమణ, కోదాడ, హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్లు, మట్టపల్లి దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, ఈవో జ్యోతి జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ ద్వారా కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు,తాసిల్దారులు కవిత,మంగా, ఆర్ అండ్ బి డిఈ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర జేఏసీ పిలుపుతో మోత్కూర్ నల్ల బ్యాడ్జీలతో బీసీ నిరసన



**మోత్కూరు జనవరి 19 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మోత్కూర్ నల్ల బ్యాడ్జీలతో నిరసనజనరల్ సీట్లలో గెలిచేది బీసీలే అగ్రకులాలకు చుక్కలు పక్కా బీసీ జేఏసీ మోత్కూర్ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42% పర్సెంట్ రిజర్వేషన్ వచ్చేవరకు ఎన్నికలు నిర్వహించనని హామీ ఇచ్చినా రెడ్డి ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్ కాస్త తగ్గించి మా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నటువంటి రెడ్డి ప్రభుత్వం ఆటలు ఇక సాగనివ్వమని వివిధ రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీ నాయకుల భుజంపై చెయ్యేసి జనరల్ ఓసీలదే అని చెప్పుకునే రోజులు మారుస్తామని మీకు దమ్ముంటే జనరల్ సీట్లలో బీసీ లకు బి ఫామ్ చేయించి బీసీల మీద నిజమైన ప్రేమ చూయించుకోవాలని డిమాండ్ చేశారు కల్లబొల్లి మాటలు నమ్మడానికి బీసీలు ఇక్కడ సిద్ధంగా లేరని జనరల్ సీట్లలో కచ్చితంగా బీసీలశీ పోటీ చేసి గెలుస్తామని ఆర్టికల్ 18 ప్రకారం మీ వారసత్వ బిరుదులు తేశీపుతామని బీసీ నాయకులు సవాల్ చేశారు ఈ కార్యక్రమంలోకలిమెలానరసయ్య జంగ శీను భయాన్ని పిచ్చయ్య ఎడ్ల నరేష్ పోన్నెబోయిన రమేష్ పోచం సోమయ్య గజ్జి మల్లేష్ తిరుమలేష్ ఆనందాస్ విద్యాసాగర్ మొరిగాల శీను అన్నపు సత్యనారాయణ ప్రభాకర్ టైలర్ శీను బుర్ర వెంకన్న పాల్గొన్నారు.

# సర్పంచ్ చేతుల మీదుగా చిన్నారికి అన్నప్రాసన

**గుండాల, జనవరి 19 (ప్రజా జ్యోతి):**

గుండాల మండల కేంద్రంలోని వడ్డరి కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్?లో గ్రామ సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య చేతుల మీదుగా చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అంగన్వాడి సెంటర్?లో అందిస్తున్న పోషకాలతో కూడిన వివిధ రకాల పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా వినియోగించాలన్నారు. అంగన్వాడి కేంద్రం చిన్నారుల భవిష్యత్తుకు పునాది వంటిదని పేర్కొన్న సర్పంచ్, ఈ కేంద్రం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే నూతన భవనం



నిర్మాణ పనులు ప్రారంభించామని, వాటిని త్వరలో పూర్తిచేసి అంగన్వాడి పాఠశాలను నూతన భవనం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పందుగ ఉపేందర్, చిన్నారుల తల్లులు, చిన్నారులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు సునీత, ఆశ కార్యకర్తలు కలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వీర్లపాలెం లిఫ్ట్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మామిడి వెంకన్న

**మిర్యాలగూడ, జనవరి 19,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండలం వీర్లపాలెం తుంగపాడు బంధం లిఫ్ట్ ఇరిగేషన్ నూతన చైర్మన్ గా మామిడి వెంకన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో ఎనచవతీతీచస్పి ఇ ఇ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన తాళం చేతులను మామిడి వెంకన్నకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎలచవతీతీచర్ నూతన చైర్మన్ మామిడి వెంకన్న ను అభినందించారు. రైతులకు అందుబాటులో ఉండి పనిచేస్తూ అందరి మన్ననలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా మామిడి వెంకన్న మాట్లాడుతూ లిఫ్ట పరిధిలోని వీర్లపాలెం అడవిదేవులపల్లి ముదిమాణిక్యం గ్రామాల రైతులకు అందుబాటులో ఉండి, సాగునీరుని అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే బిఎలచవతీతీచర్, వీర్లపాలెం మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి లకు



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, నాగరాజు నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ అభివృద్ధి పిడుగు.. ప్రత్యర్థులకు పగుళ్లు

**472 కోట్ల పనులు.. కాంగ్రెస్ పాలనకు గట్టి ముద్ర**

**ఏళ్లుగా కోదాడను దోచుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదు**

**అధికారంలో ఉన్నప్పుడు నోరు మూసుకుని.. ఇప్పుడు అరుపులే అరుపులు**

**ఏళ్లుగా కోదాడను దోచుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదు**

**ఎడవల్లి బాల్ రెడ్డి**

**కోదాడ టౌన్, జనవరి 18 (ప్రజా జ్యోతి):**

కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో జరుగుతున్న వేగవంతమైన అభివృద్ధి ప్రత్యర్థి పార్టీలకు రాజకీయ గుబులు పుట్టిస్తోంది. ఏళ్ల తరబడి కోదాడను నిర్లక్ష్యం చేసిన వారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రూ.472 కోట్ల అభివృద్ధి పనులను చూసి అబద్ధాల రాజకీయాలకు దిగుతున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి ఘాటుగా విరుచుకుపడ్డారు."చేసింది శూన్యం.. చెప్పేది ఎక్కువ.. ప్రజలకు మోసం చేసిన చరిత్రే ప్రత్యర్థుల గుర్తింపు. కానీ కాంగ్రెస్ పాలనలో మాటలకు కాదు -- పనులకు స్థానం ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**258 కోట్ల డ్రైనేజీతో పట్టణానికి శాశ్వత విముక్తి**

పట్టణ ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న పారిశుధ్య సమస్యలకు తెరదించేందుకు జీవో నంబర్ 23 (17-03-2025) ప్రకారం రూ.258 కోట్లతో అండర్?గ్రౌండ్ డ్రైనేజీ పనులకు టెండర్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయితే కోదాడ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందన్నారు.

**నిర్మాణాలు గాలిలో కాదు.. నేల మీదే**

కోర్టు భవనం 60 శాతం, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి 50 శాతం పూర్తయ్యాయని, బాలాజీ నగర్--శ్రీరంగాపురం సెంటర్ల అభివృద్ధి కూడా 50 శాతం దాటిందన్నారు. మున్సిపాలిటీ భవనం నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, రాబోయే నెలల్లోనే పనులన్నీ పూర్తి చేసి చూపిస్తామని సవాల్ విసిరారు.

**అన్ని వర్గాలకూ సమాన న్యాయం**

ముస్లిం సోదరుల కోసం ఈద్గా, షాదీఖానా నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. కేఆర్ కళాశాల ప్రాంగణంలో నవోదయ పాఠశాల భూమిపూజ త్వరలోనే జరగనుందని చెప్పారు. అభివృద్ధి అంటే కొద్ది మందికే కాదు -- ప్రతి వర్గానికీ మేలు చేయడమేనన్నారు.

**డబ్బు రాజకీయాలకు చెక్**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలోనే జరుగుతుందని, కార్యకర్తల త్యాగం--పనితీరే ప్రమాణమని స్పష్టం చేశారు. డబ్బు, దౌర్జన్య రాజకీయాలకు కాంగ్రెస్?లో స్థానం లేదన్నారు. ప్రజలే తుది న్యాయస్థానం అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారాలకు కోదాడ ప్రజలే తుది తీర్పు ఇస్తారని ఎడవల్లి బాల్రెడ్డి హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో ఎవరు పనిచేశారు, ఎవరు మాటలకే పరిమితమయ్యారో ప్రజలు తేల్చి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో చందా నిర్మల, షేక్ ముస్తఫా, లిక్కి మోహన్రావు యాదవ్, కంబాల ప్రసాద్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పిడతల శ్రీను, కుడుముల లక్ష్మీనారాయణ, రవి నాయక్, కుడుముల రాంబాబు, మేకపోతుల సత్యనారాయణ గౌడ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి సర్పంచులే మూలస్తంభాలు

## కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ టౌన్, జనవరి 19 ( ప్రజా జ్యోతి):**

గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులే మూలస్తంభాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై గ్రామ సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం సర్పంచులకే ఉంటుందని, అందువల్ల అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరాలంటే వారి కృషి అత్యంత అవసరమని ఆమె పేర్కొన్నారు.సోమవారం కోదాడ పట్టణంలోని కేఆర్?ఆర్? కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, గ్రామపంచాయతీలకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత రహదారులు, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల విశ్వాసం పొందేలా పాలన సాగించాలని ఆమె హితవు పలికారు.సర్పంచులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు భారీ ఆర్థిక తోడ్పాటు

**రూ.1.75 కోట్ల వడ్డీలేని రుణాల సబ్సిడీ చెక్కులు పంపిణీ**



**కోదాడ టౌన్, జనవరి 19 (ప్రజా జ్యోతి):**

స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆర్థిక చేయూతనిస్తోంది. కోదాడ మున్సిపాల్టీ ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రూ.1 కోటి 75 లక్షల విలువైన వడ్డీలేని రుణాల సబ్సిడీ చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబన లేకుండా సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందుకే ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను కేంద్రంగా చేసుకుని వడ్డీలేని రుణాల సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ నిధులతో మహిళలు చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు విస్తరించుకోవచ్చని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళల జీవితాల్లో నమ్మకం నింపుతున్నాయని, ప్రతి రూపాయి పేదల సంక్షేమానికే వెచ్చిస్తున్నామని పద్మావతి రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ,ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిఈ లక్ష్మి, మెప్మా సి ఓ వెంకన్న, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

**ఘనంగా చదువుల తల్లి విగ్రహ శంకుస్థాపన**

**కోదాడ టౌన్,జనవరి 19 (ప్రజా జ్యోతి):**





కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్?లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహ ఏర్పాటుకు సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. సొసైటీ అధ్యక్షురాలు పబ్బా గీతాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుల తల్లి ఆశీస్సులు ఉండాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం సొసైటీ కార్యదర్శి ఓరుగంటి రమాదేవి పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యాదా శ్రీనివాసరావు, సొసైటీ సభ్యులు యాదా రాణి, బొగ్గారపు రేఖ, వంకాయల స్వాతి, వంగవీటి సత్య,ఇమ్మడి సతీష్ బాబు, బండారు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు యాదా శ్రీనివాసరావు, కందిబండ అఖిల్ షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

# 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు జనవరి 19 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన భోగారం లక్ష్మి ఇటీవల మరణించడంతో వంగ పల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన మల్లేష్, ఏ గ్గిడి వెంకటయ్య, బుగ్గ సిద్ధులు, జీవుల కలపెల్లి వెంకటేష్, అనంతుల నవీన్ రెడ్డి, జంపాల నాగచందర్ ,వంగపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తమ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

కోదాడ టౌన్,జనవరి 19 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో తమకు వారసత్వంగా వచ్చిన ఒక ఎకరం ఇరవై ఏడు గుంటల భూమిని అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని మల్లు బిక్షా రెడ్డి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ ను కలిసి భూమికి సంబంధించిన అన్ని పత్రాలను అందించి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. తాము ఎన్నో ఏండ్లుగా అట్టి పొలాన్ని సాగు చేసుకుంటున్నామని రాత్రికి రాత్రి కొంతమంది వ్యక్తులు నాటు వేసిన భూమిని దున్ని అక్రమంగా ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డులు అన్ని పరిశీలించి న్యాయం చేయవలసిందిగా కోరారు.



## విద్యాశాఖ అడిషనల్ సెక్రటరీగా వాంకుడొతు సైదా నియామకం

**గరిడేపల్లి,జనవరి 19(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం లచ్చ తండా గ్రామానికి చెందిన వాంకుడొతు సైదా విద్యాశాఖ అడిషనల్ సెక్రటరీగా నియామకం కావడం పట్ల మండల విద్యాధికారి ఛత్రు నాయక్ ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ



సందర్భం గా ఎంఈఓ ఛత్రు నాయక్ మాట్లాడుతూ వెనుకబడిన గ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తి రాష్ట్రస్థాయి అత్యంత కీలకమైన బాధ్యతాయుతమైన పదవిని అధిరోహిం చడం ప్రతి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.నిరంతర కృషి,అంకిత భావం,విద్యా రంగంపై ఉన్న నిబద్ధతే వాంకుడొతు సైదాను ఈ స్థాయికి తీసుకువచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి.వెంకటరెడ్డి,సంఘం జిల్లా కార్యదర్శి కి.బాల సైదిరెడ్డి ఎఫ్ డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్ ఆర్.రవీందర్, సి ఆర్ పి రామకృష్ణ సైదా నాయక్,జి.వెంకటరెడ్డి పలువురు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహనతో పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్?రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం

ఎర్నేని యువసేన సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

ఎర్నేని బాబు కు మద్దత్తు గా యువసేన క్యాలెండర్ రూపొందించడం అభినందనీయం

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ టౌన్,జనవరి 19 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణం లో ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజక వర్గం లో సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, మాజీ సర్పంచ్ గా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యువత అభిమానం పొంది యువత చే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎర్నేని బాబు అభినందనీయులన్నారు.యువ సేన కేలండర్ తో పాటు నూతన సంవత్సరం లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్నేని బాబు కుసుమ, ఎర్నేని నిర్మల, రావెళ్ల కృష్ణారావు, మాజీ కౌన్సిలర్ కాజా, మైలర్ శెట్టి భాస్కర్, మునగాల కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీను, మాజీ కౌన్సిలర్ కోటిరెడ్డి, లైటింగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించండి

నల్గొండ డిపో ఆరకు కంకణాలగూడెం, మిర్యాల సర్పంచ్ల వినతి

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 19, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రం నుంచి కంకణాల గూడెం, చిమిర్యాల గ్రామాల మీదుగా చౌటుప్పల్ వరకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని సర్పంచులు పాలెం వీరేశ్ గౌడ్, ఉప్పల రమేష్ గౌడ్ లు నల్లగొండ ఆర్టీసీ డిపో ఆరచవతీతీచం, డిఎం లను కోరారు. సోమవారం వారిని కలిసి వినతి పత్రాలను అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించి బస్సులను నడిపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు దోనూరు వీరారెడ్డి, బిఆరచవతీతీచస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్తల కిషన్, నాయకులు, వార్డు సభ్యులు రాచకొండ గిరిబాబు, ముడుపు రంగారెడ్డి, మోగుదాల వసంత, దాసోజు వెంకటాచారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధినాయకుడి రాకతో బిఆరస్ శ్రేణుల్లో జోష్..!





## అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎన్ బి ఆర్

మిర్యాలగూడ, జనవరి 19,( ప్రజాజ్యోతి ): మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు విదేశీ పర్యటన ముగించుకొని రావటంతో బిఆరచవతీతీచస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. సోమవారం పార్టీ కార్యాలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే భాస్కరరావుకు పెద్ద ఎత్తున విఆరచవతీతీచస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. అనంతరం మున్సిపాలిటీ ఎన్నికల్లో అనుసరించిన విధి విధానాలపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ వార్డుల వారీగా పోటీకి సిద్ధమైన అభ్యర్థులలో జనాకర్షణ ఉన్న నాయకులను బరిలోకి దించాలని సూచించారు. ఓటర్ లిస్టులను పరిశీలించి, గెలుపు దిశగా వ్యూహాలు రచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, నల్లమోతు సిద్ధార్థ, ఎండి మోసిన్ అలీ, ఎండి మగ్దుంపాషా, ఎండి ఇలియాస్ ఖాన్, పద్మశెట్టి కోటేశ్వరరావు, ఎండి మాజీద్, సాదినేని శ్రీనివాసరావు, చౌగాని బిక్షం గౌడ్, ఎండి షోయబ్, దైద సత్యం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, వింజం శ్రీధర్, పెండ్యాల పద్మ, కోదాటి రమ, షహనాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం సమక్షంలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్‌లో చేరిక



**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని 12వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవరాయ కుమార్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ మాట్లాడుతూ కొత్త సభ్యుల చేరిక పార్టీ అభివృద్ధికి, స్థానిక ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి సహాయపడుతుందని అన్నారు. దేవరాయ కుమార్ కు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుగట్టు క్షేత్రంలో అమావాస్య సందర్భంగా భక్తుడి వాహనం చోరీ

నార్కట్ పల్లి, జనవరి 19 ( ప్రజా జ్యోతి ): సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు అమావాస్య సందర్భంగా భక్తులు అధిక దర్శనమిచ్చారు. భక్తులకు సరైన సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. మునుగోడు మండలం రాగి గూడెం గ్రామానికి చెందిన ఉడుత సైదులు అమావాస్య సందర్భంగా చెరువుగట్టు పుణ్యక్షేత్రం కు దైవ దర్శనం నిమిత్తం కుటుంబ సమేతంగా విచ్చేసి పార్కింగ్ స్థలం దగ్గర తన యొక్క ద్విచక్ర వాహనం ఫ్యాషన్ ప్రో బైకు,ఉంచి దర్శన నిమిత్తం వెళ్లి వచ్చి చూడగానే గుర్తుతెలియని వ్యక్తులు తన యొక్క వాహనాన్ని అపహరించుకుపోయారని అతడు కన్నీరు మున్నీరయ్యాడు. ఈ సందర్భంగా నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై. పందిరి విష్ణు తెలిపారు.






## వెంకట్ రెడ్డికి ఘన నివాళు లర్పించిన పలువురు నాయకులు..

**నూతనకల్.. జనవరి 19(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బాణాల వెంకటరెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి మండలానికి చెందిన పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. నివాళు లర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, బిఆరచవతీతీచస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముగుల్ల వెంకన్న గౌడ్, బిఆరచవతీతీచస్వి మండల అధ్యక్షులు వీరమల్ల యాదగిరి,వార్డు సభ్యులు దానబోయిన గోవర్ధన్, సంగినేని సురేందర్,నాయకులు దేవి రెడ్డి మల్లారెడ్డి,మూరగుండ్ల, సైదులు,రవీందర్ రెడ్డి,సంపత్ రెడ్డి,సత్తిరెడ్డి,లింగారెడ్డి,ఉపేందర్ రెడ్డి,బాజీ,మహేష్,సంపత్ రెడ్డి, లింగయ్య,నరేష్,అనిల్,కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,అంజపల్లిలక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి బొజ్జ శ్రీనివాస్,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య,దేశోదు మధు,మున్న అశోక్,బాణాల చంద్రారెడ్డి,పెద్దింటి వెంకట్ రెడ్డి, పందిరి రామ్ రెడ్డి ఉన్నారు.



# అమావాస్య సందర్భంగా చెరువుగట్టు క్షేత్రంలో భారీగా పెరిగిన భక్త జనం









**సమస్యల వలలో చెరువుగట్టు క్షేత్రం**

**కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలం**

**సమస్యల తీర్చాలని భక్తుల డిమాండ్ !**

**త్వరలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు !**

**నార్కట్ పల్లి, జనవరి 19 ( ప్రజా జ్యోతి ):**

తెలంగాణలో రెండవ అతిపెద్ద ప్రముఖ సుప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ పార్వతి జడలరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి మొక్కులు చెల్లించుకుంటారు. అమావాస్య, పౌర్ణమి సందర్భంగా ఆలయ పరిసరాల్లోని కోనేరు వద్ద ఏర్పాటు చేసిన అశుభ్రతతో, కోనేరులో వాటర్ బాటిల్స్ ,నిమ్మకాయలు, గుమ్మడికాయలు భక్తులు తడి బట్టలతో అక్కడే వదిలేసిన తీరు వర్ణనాతీతం అమావాస్య సందర్భంగా మూడు గుండ్ల దర్శనానికి, చేరడానికి కనీసం మూడు గంటల సమయం పడుతుండడంతో భక్తులు చాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 23 నుంచి 30 తారీఖు వరకు కళ్యాణ మహోత్సవం జరగవలసి ఉండగా, అధికారులు ఇంతవరకు ఏమాత్రం పట్టించుకోవడం గమనార్హం. చెరువుగట్టు గుట్టపై, ఉన్న ఆలయ ప్రాంగణంలో చెత్తాచెదారంతో దర్శనమిస్తున్న పట్టించుకునే నాధుడే లేడు.

# మోడల్ స్కూల్‌లో కొత్త విద్యార్థుల ప్రవేశానికి ఆహ్వానం



**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఆరవ తరగతి ప్రవేశాలకు, అలాగే 7వ నుండి 10వ తరగతి ఖాళీ సీట్లకు ప్రవేశ పరీక్ష ద్వారా దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ సోమవారం ప్రకటించిన ప్రకారం, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న నిర్వహించబడుతుంది. ఆరవ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, 7వ--10వ తరగతి ఖాళీ సీట్ల పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఉంటుంది. పరీక్ష ఆబ్జెక్టివ్ బహుళ ఎంపిక ప్రశ్నల విధానంలో ఉంటుంది. అర్హత కలిగిన విద్యార్థులు ఫిబ్రవరి 28వ తేదీ వరకు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ప్రభుత్వ ప్లాట్లు విక్రయిస్తే స్వాధీనం చేసుకోవాలి

**తిరిగి పేదలకే పంచాలి ఎమ్మార్వో కు వినతి**

**ఆలేరు జనవరి 19( ప్రజా జ్యోతి)**

పేదలకు ఇచ్చిన ప్లాట్లను మధ్య దళారులు కమిషన్ల కోసం ఆశలు పెట్టి కారు చౌకగా అమ్మకాలు చేయిస్తున్నారని గొలనుకొండ ప్లాట్ల సాధన కమిటీ కన్వీనర్ తీగల వెంకటేష్ ఆరోపించారు.ఆలేరు మండలం కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం ఇచ్చి మాట్లాడారు.గోలనుకొండ గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం ఇల్లు లేని పేదలకు సర్వేనెంబర్ 42, 272 లో 212 మంది పేదలకు అప్పటి ఎమ్మార్వో పట్టాలు పంపిణీ చేశారని చెప్పారు.గత సంవత్సరం అనేక పోరాటాల ఫలితంగా లేఔట్ చేసి తాసిల్దారు సర్వేర్ ప్లాట్లకు హద్దులు పాతి లబ్ధిదారులకు ఇచ్చారని తెలిపారు.ప్లాట్లు తీసుకున్న పేదల ఆర్థిక పరిస్థితులను ఆసరా చేసుకుని మధ్య దళారులు వారికి ఆశలు చూపెట్టి కమిషన్ల కోసం ప్లాట్లను ఇతరులకు విక్రయిస్తున్నారని ఎమ్మార్వోకు వివరించారు. లబ్ధిదారుని కి ఇచ్చిన సర్టిఫికెట్ లోనే ప్లాట్ లని కొనుట అమ్మట నేరమని ఒకవేళ అలా ఎవరైనా కొనుగోలు చేస్తే ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం ఉందని ప్రకటన ఉందన్నారు.అమాయకులు ఇవేమీ తెలియక 100 రూపాయల బాండ్ పేపర్ మీద రాసుకొని కొనుగోలు చేస్తున్నారని అలాంటివారు నష్టపోతారని చేతులు జోడిచ్చి మొక్కుతూ ఆవేదన వ్యక్తం చేశారు.ప్లాట్లను ఎవరు కొనుగోలు చేయొద్దని చేసినట్లయితే తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గ్రామంలోనికి పేదలకు తిరిగి ఇచ్చే విధంగా ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.గ్రామంలో ఎవరైనా ప్లాట్లు కొనుగోలు చెయ్యాలనుకుంటే ఎమ్మార్వో అనుమతి



తీసుకోవాలన్నారు.అలా చెయ్యకపోతే తహసీల్దార్ దృష్టికి ఎవరు తీసుకువచ్చినా ఆ ప్లాట్ ను రద్దు చేసేందుకు చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యుడు సంఘీ రాజు చిట్యాల సుధాకర్ పాల్గొన్నారు.

# మాటనిలుపుకున్న సర్పంచ్

## కొండముచ్చుతో కోతుల తరిమివేత

మిర్యాలగూడ, జనవరి 19,( ప్రజాజ్యోతి ): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామ సర్పంచ్ బెజ్జం సాయి. గ్రామంలో కోతుల బెడదను నివారించేందుకు కొండముచ్చును తన బైక్ పై ఎక్కించుకుని కోతులను గ్రామం నుండి తరిమివేశారు. గత కొంతకాలంగా గ్రామంలో కోతులతో ప్రజలు అనేక ఇబ్బందులు పాలు కావటమే కాక, గాయాల పాలు ఆయన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సందర్భంగా తాను గెలవగానే కోతుల బెడదని నివారించే చర్యలు చేపడతానని



సర్పంచ్ బెజ్జం సాయి హామీ ఇచ్చారు. అన్నమాట ప్రకారం కోతులను గ్రామం నుండి తరిమివేసి మాట నిలుపుకున్న సర్పంచును గ్రామస్తులు అభినందించారు. అనంతరం స్థానిక మండల పరిషత్



పాఠశాలలో సర్పంచ్ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని నాణ్యతగా అందజేయాలని నిర్వాహకులను కోరారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, తనవంతు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రూల్స్ పై రాష్ట్ర ఆప్కారి శాఖ సీరియస్...?

## సంస్థాన్ నారాయణపురం మండలంలో వైన్ షాపుల బందుతో దిగివచ్చిన ఆప్కారి అధికారులు

## దగ్గరుండి ఓపెన్ చేయించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆప్కారి శాఖ టాస్కోర్స్ అధికారులు

## టెండర్ నిబంధన ప్రకారమే నడిపించాలని వైన్స్ యజమానులకు అధికారుల సూచన

## యాదాద్రి జిల్లా కలెక్టర్ కు వైన్స్ యజమానుల ఫిర్యాదు..!?

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 19, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైన్ షాపులకు పెడుతున్న నిబంధనలను రాష్ట్ర ఆప్కారి శాఖ అధికారులు సీరియస్ గా తీసుకున్నట్లుగా తెలుస్తుంది. గత రెండు రోజులుగా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మూడు వైన్ షాపుల యజమానులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పెడుతున్న నిబంధనలకు నిరసనగా షాపులను బందు చేసిన విషయం తెలిసింది. వైన్ షాపులు బంద్ చేసిన తీరును ఆప్కారి శాఖ అధికారులు జిల్లా, రాష్ట్ర ఆప్కారి శాఖ దృష్టికి తీసుకు వెళ్లినట్లుగా తెలుస్తుంది. దీనికి స్పందించిన రాష్ట్ర అధికారులు షాపులను వెంటనే తెరిపించాలని, ప్రభుత్వా నిబంధనల ప్రకారమే నడిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆప్కారి టాస్క్ ఫోర్స్ అధికారులకు సూచించినట్లు తెలుస్తుంది. దీనితో సోమవారం ఉదయం టాస్క్ ఫోర్స్ జిల్లా అధికారులు షాపులను ఉదయం 10 గంటలకు దగ్గరుండి ఓపెన్ చేయించారు. ప్రభుత్వ వైన్స్ టెండర్ నిబంధనల ప్రకారమే వైన్స్ షాపులను, సిట్టింగ్ రూములను నడిపించాలని యజమానులకు సూచించారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచిస్తున్న నిబంధనల తో తమకు సంబంధం లేదని, ఆ విషయం ప్రభుత్వంతో మాట్లాడాలని అధికారులు షాపు యజమానులకు వివరించినట్లుగా తెలుస్తుంది. షాపులను మాత్రం నిబంధనల ప్రకారమే నడిపించాలని సూచించి వెళ్లారు. ఇదిలా ఉండగా తాము షాపులను ఎమ్మెల్యే నిబంధనల ప్రకారం నిర్వహించలేమని వైన్స్ యజమానులు ఆప్కారి శాఖ అధికారులకు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందించినట్లుగా ప్రచారం జరుగుతున్నది. తాము టెండర్ నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరము ఒక్కొక్క షాపు నుంచి 60 లక్షల రూపాయలను ప్రభుత్వానికి పన్నులు చెల్లించాల్సి ఉంటుందని, ఎమ్మెల్యే సూచించే నిబంధనల ప్రకారం తాము షాపులను నడిపిస్తే తీవ్రంగా నష్టపోతామని వైన్స్ యజమానులు ఆప్కారి అధికారులకు, జిల్లా కలెక్టర్ కు వివరించినట్లుగా తెలుస్తోంది. దీనికి స్పందనగానే ఆప్కారి టాస్క్ ఫోర్స్ అధికారులు వైన్ షాపులను దగ్గరుండి సోమవారం ఓపెన్ చేయించి నడిపించారు. సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆప్కారి శాఖ పరిధిలో ఉండగా, నియోజకవర్గంలోని గట్టుప్పల్, మునుగోడు, చండూర్, మర్రిగూడెం, నాంపల్లి మండలాలు నల్లగొండ జిల్లా ఆప్కారి శాఖ పరిధిలో ఉన్నాయి. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచనలను నలగొండ జిల్లా పరిధిలోని 5 మండలాల వైన్స్ యజమానులు పాటిస్తున్నారు. అటు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిబంధనలు పాటిస్తే తామ నష్టపోతామని, నిబంధనల ప్రకారం టెండరు వేసినందున తమకు పూర్తి రక్షణ ఆప్కారి శాఖ ఆధ్వర్యంలో కల్పించాలని పేరు చెప్పడానికి ఇష్టపడని వైన్స్ యజమాని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# మీకు ఇచ్చిన మాట ప్రకారం బహదూర్‌పేటని గ్రామ పంచాయతీ చేస్తా

**ఆలేరు జనవరి 19 (ప్రజా జ్యోతి)**

మీకు ఇచ్చిన మాట ప్రకారం బహుదూర్ పేట ని , యాదావీదుగా గ్రామపంచాయతీ గా చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య ఆలేరు మున్సిపాలిటీ వద్దు, బహుదూర్ పేట గ్రామపంచాయతీ ముద్దు, అని కోరుతూ బహదూర్?పేట ప్రజల నిరవధిక నిరసన దీక్షలు గత నాలుగు రోజుల నుండి చేపట్టగా, వారికి మొబైల్ ఫోన్లో సోమవారం తెలియజేశారు. యాదాద్రి భువనగిరి ఆలేరు మున్సిపాలిటీ ఏర్పాటు నుండి, పక్కనే ఉన్న బహుదూర్పేట గ్రామాన్ని సైతం మున్సిపాలిటీలో బిఆరచవతీతీచస్ ప్రభుత్వం విలీనం చేసింది. విలీనం చేసిన నాటినుండి బహదూర్?పేట గ్రామాన్ని తిరిగి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్కు వినతి పత్రాలు అందజేశారు. 2023 డిసెంబర్ శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పంచాయతీగా ఏర్పాటు చేస్తానని, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో బహదూర్?పేటను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని,



గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీలో విలీనం చేసిన తర్వాత ,అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా పరిస్థితి ఉన్నదని, ఉపాధి అవకాశాలు లేక గ్రామ ప్రజలు బతుకుతెరువు కోసం హైదరాబాద్?కు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. మున్సిపాలిటీలో చేరిన తర్వాత ఇంటి పన్ను, నల్ల పన్నుల భారం భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యేకు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి, జిల్లా కలెక్టర్?కు వినతిపత్రాలు అందజేశామని, అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాన్ని చిన్నచూపుగా చూస్తున్నారని ఆరోపించారు.ఎమ్మెల్యే హామీతో కమిటీ సభ్యులు దీక్ష విరమించారు.

# చెక్ డ్యాం లీకేజీ రైతుల ఇబ్బందులు



**నాంపల్లి,జనవరి,19(ప్రజాజ్యోతి)**

:మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ బండ తిమ్మాపురం, పగిడిపల్లి రెవిన్యూ శివారులో గల భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న చెక్ డాం లీకేజీ కాగా,స్థానిక సుంకిశాల మాజీ సర్పంచ్ బాషిపాక రాములు వెంటనే నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించి రైతుల ఇబ్బందులు వివరించారు. స్పందించిన అధికారులు సోమవారం చెక్ డ్యాం లీకేజీలను పరిశీలించి, ఎస్టిమేషన్ వెయ్యడం జరిగింది. త్వరలోనే చెక్ డ్యాం మరమ్మతుల పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆరస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి):సూర్యాపేట మున్సిపాలిటీ 22వ వార్డులో సోమవారం బిఆరచవతీతీచస్ పార్టీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్



నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. సూర్యాపేట జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత మాజీమంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికే దక్కుతుందన్నారు.అభివృద్దే లక్ష్యంగా పనిచేసే బిఆరచవతీతీచస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోత్కూరి సందీప్,గోనె అశోక్, తీరందాసు శ్రీనివాస్,పరెడ్డి ఉపేందర్,సొందు భాయ్, నరేష్, నవీన్,ఉదయ్, సతీష్,వార్డు ఇన్చార్జిలు బోయిల్లా రవి, సుదర్శన్,
దాసరి సతీష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణికి 43 ఫిర్యాదులు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## అన్ని శాఖలు వారి డిడిఓ బ్యాంక్ అకౌంట్ వివరాలు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ జనవరి 14(ప్రజాజ్యోతి):ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు.వివిధ శాఖలలో చాలా కాలం పెండింగ్ లో ఉన్న పిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని పేర్కొన్నారు.ప్రజావాణి దరఖాస్తులపై పర్యవేక్షణ ఉంటుందని,అలాగే కొన్ని శాఖలలో పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.వాటిని తగ్గించుకోవాలని,జిల్లాలోని ప్రతి శాఖ తమ యొక్క డిడిఓ బ్యాంక్ అకౌంట్ వివరాలు జిల్లా అకౌంట్ వెరిఫికేషన్ కమిటీకి సంబంధిత ప్రొఫార్మాలో పూర్తిచేసీ కమిటీ ముందు హాజరుకావాలని అన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 21 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 5, డీపీఓ 4, డిఎంహెచచవతీతీచ 2, మిగిలిన 11 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 43 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.వచ్చిన దరఖాస్తులను



పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిప్యూటీ సీఈవో శిరీష, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఈఓ అశోక్, డీఎంహెచచవతీతీచ పి.వెంకటరమణ, డీఎసచవతీతీచ మోహన్ బాబు, సిపిఓ కిషన్ నాయక్, సంక్షేమ అధికారులు దయానంద్ రాణి, శంకర్, నరసింహారావు, నరసింహ జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలు నిర్వహించడం అభినందనీయం

**నూతనకల్.. జనవరి 19(ప్రజాజ్యోతి):**

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్ జిల్లాల స్థాయి క్రికెట్, క్యారమ్స్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని ఓటమి చెందిన జట్టు నిరాశ చెందకుండా గెలుపు కోసం మరొకసారి ప్రయత్నించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లాస్థాయిలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు నిర్వహించిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులను అభినందించారు.



ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, కాటేపల్లి దేవకుమార్, నకరికంటి వెంకన్న, కటకం మధు, యూత్ సభ్యులు మాదిరెడ్డి విజయేందర్ రెడ్డి, క్రాంతి రెడ్డి, వివేక్ రెడ్డి, విగ్నేశ్వర్, ఉదయ్, ప్రవీణ్, తదితరులున్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**నూతనకల్.. జనవరి 19( ప్రజాజ్యోతి) :**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తలపెట్టిన జీపుజాతర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాకార్మిక రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, వేల్పుల వెంకన్న, బొజ్జ శీను, అంజపెల్లి లక్ష్మయ్య, పులసరి వెంకటముత్యం, కందాల కృష్ణారెడ్డి, కొల్లు జనార్దన్ రెడ్డి, రామసాని సుదర్శన్ రెడ్డి, సామ శ్యాంసుందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాజకీయాలకతీతంగా సంఘాన్ని బలోపేతం చేయాలి

**జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

**విద్యా నిధికి రూ.లక్ష చెక్కు అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి):రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రాజకీయాలకతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీఆరఎవతీతీచస్ పార్టీ రాష్ట్ర నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంతో పాటు సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలదని అన్నారు.రెడ్డి కులస్తులలో అనేక మంది డాక్టర్లు, లాయర్లు ఉన్నారని వారంతా ప్రతి రోజు ఓ గంట పాటు తమ వర్గానికి ఉచిత సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.రెడ్డిలకునాయకత్వం, త్యాగగుణం,లీడర్ షిప్ అనేది తయారు చేసుకుందే తప్ప ఎవరో ఇస్తే వచ్చింది కాదన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని, అందుకు కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఈ సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేద విద్యార్థుల చదువు కోసం విద్యానిధికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు.అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కొండపల్లి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారిగా మద్ది సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాంచంద్రారెడ్డి, కొండేటి విజయ్ పాల్ రె డ్డి, కాసర్ల చంద్రారెడ్డి, దండ అరవింద్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గంగ లింగారెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీధర్ రెడ్డి, చిలుముల సైదిరెడ్డి, కో-ఆర్డినేటర్లుగా దండ వెంకటరెడ్డి, కొణతం వెంకట్రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వెన్న వెంకట్ రెడ్డి, గుత్త సోమిరెడ్డి, గవ్వ కేశవరెడ్డి, మంగళంపల్లి వీరారెడ్డి, వెన్న లింగారెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి,గుత్తికొండ రమేష్ రెడ్డి,సామ వెంకటరెడ్డి,ముదిరెడ్డి వెంకటరెడ్డి,చింతరెడ్డి పాపిరెడ్డి,ఏలేటి ప్రవీణ్ రెడ్డి,సూరం అనిల్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి,గోదాల రంగారెడ్డి,నూకల సుదర్శన్ రెడ్డి,వెంకటరెడ్డి,ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.






# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 19, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన గోశిక శ్రీనివాసులు కు 60 వేల రూపాయల చెక్కును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేయించారు. ఆ చెక్కును సోమవారం లబ్ధిదా రునికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, వార్డు సభ్యుడు సూరపల్లి వెంకటేష్, నాయకులు ఉప్పల వెంకటేష్, గునుగంటి రాజు, హర్షద్, హశం, సాదిక్, ఖురేషి పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి)**

:గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ




ముఖ్యఅతిథి సందేశానికి శాఖల అభివృద్ధి కార్యక్రమాల నివేదికలను పంపించాలని అన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ,అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, సిపిఓ కిషన్ నాయక్, డిఈఓ అశోక్, డిపిఓ యాదగిరి, ఇన్చార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష,జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ

**మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ**

**మహిళా సాధికారతకు అండగా ఇందిరమ్మ రాజ్యం**

**మహిళా ఆర్థికాభివృద్ధే లక్ష్యం**

**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి**

**నాగార్జునసాగర్ జనవరి 19 ప్రజా జ్యోతి**



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుంది ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు,సోమవారం నందికొండ పురపాలక కమిషనర్ చింతా వేణు అధ్యక్షతన కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన



ఆడబిడ్డలకు ఇందిరమ్మ కానుక,వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు,ఈ సందర్భంగా 128 మహిళా స్వయం సహాయక సంఘాలకు చెందిన ప్రతినిధులకు 29,32,368 వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు,అలాగే పట్టణంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఆర్థికంగా చేయూతనిస్తూ సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు,ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహకాలను మహిళలు చిన్న తరహా పరిశ్రమలు లేదా స్వయం ఉపాధి యూనిట్లఏర్పాటుకు ఉపయోగించు కోవాలని ఆయన సూచించారు అలాగే సకాలంలో రుణాలు చెల్లించి,ప్రభుత్వం నుండి మరిన్ని రాయితీలు పొందాలని కోరారు,పండుగ పూట ఆడబిడ్డలకు అన్నగా తోడుండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కానుకను అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఆదేశించారు, అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పథకాలలో భాగస్వాములు కావాలని తెలిపారు,నందికొండ లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు,పురపాలక సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్,పార్టీ సీనియర్ నాయకులు మధుకూరి రాంబాబు రాజా ప్రసాద్,మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,మాజీ వైస్ చైర్మన్ లు నాగరాజు విక్రమ్,రఘువీర్,కొల్లి రామకృష్ణా రెడ్డి, ఉండ్రాల శ్రీను,పగడాల నాగరాజు,పెద్దవూర ఎంఆర్?ఓ శ్రీదేవి,ఆర్?ఐ శ్రీనివాస్ రెడ్డి,మెప్మా ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 19(ప్రజాజ్యోతి):**

క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు.జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘ సూర్యాపేట మండల యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.సంఘ సభ్యులు అందరూ ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దండ శ్యామ్ సుందర్ రెడ్డి, కోశాధికారి ఎసచవతీతీచ హమిద్ ఖాన్, మఠంపల్లి మండల అధ్యక్షులు కోటయ్య, సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్షులు సుదగాని నాగేశ్వరరావు, కార్యదర్శి శనగల యాదగిరి, జ్ఞాన సుందర్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ వ్యాఖ్యల ఎఫెక్ట్.. రికార్డు స్థాయికి చేరిన పసిడి, వెండి

**యూరప్ దేశాలపై కొత్త సుంకాలంటూ ట్రంప్ బెదిరింపులే ప్రధాన కారణం**

**ఎంసీఎక్స్ లో తులం బంగారం ధర రూ. 1.44 లక్షలకు చేరిన వైనం**

**రూ. 3 లక్షలు దాటిన కేజీ వెండి ధర**

**సురక్షిత పెట్టుబడిగా బంగారంలోకి భారీగా తరలివస్తున్న పెట్టుబడులు**

**హైదరాబాద్,**

సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి ధరలు ఈరోజు చరిత్రాత్మక గరిష్ఠ స్థాయికి చేరాయి. గ్రీన్?లాండ్ వివాదం నేపథ్యంలో పలు యూరోపియన్ దేశాలపై కొత్తగా సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో ఇన్వెస్టర్లు బంగారం వైపు పరుగులు పెట్టారు. దీంతో అంతర్జాతీయంగా, దేశీయంగా పసిడి, వెండి ధరలు కొత్త రికార్డులు సృష్టించాయి.దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (వీజుశ)లో ఫిబ్రవరి ఫ్యూచర్స్ బంగారం ధర 1.68 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1,44,905 పలికింది. అలాగే మార్చి ఫ్యూచర్స్ వెండి ధర ఏకంగా 4.39 శాతం వృద్ధితో కేజీకి రూ. 3,00,400 వద్ద ఆల్ టైమ్ హై రికార్డును నమోదు చేసింది. అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో కూడా ఔన్స్ బంగారం ధర 1.6 శాతానికి పైగా పెరిగి 4,700 డాలర్ల స్థాయిని తాకింది.గ్రీన్‌లాండ్?ను కొనుగోలు చేసేందుకు అమెరికాను అనుమతించే వరకు యూరప్‌లోని ఎనిమిది దేశాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో ఆందోళన పెరిగి, వారు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం, వెండి వైపు మళ్లించారు.రాజకీయ అస్థిరత, అమెరికా ద్రవ్య విధానంపై నెలకొన్న సందేహాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా బంగారం ధరల పెరుగుదలకు దోహదపడ్డాయని మెహతా ఈక్విటీస్ ఉపాధ్యక్షుడు రాహుల్ కలాంత్రి తెలిపారు. సౌరశక్తి, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ వంటి రంగాల్లో వెండికి పెరుగుతున్న డిమాండ్ కూడా దాని ధరల పెరుగుదలకు కార?ణ?మ?వుతోంది. డాలర్ ఇండెక్స్?లోని ఒడుదొడుకులు, సుంకాలపై యూఎస్ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ వారం కూడా బులియన్ మార్కెట్ లో ఒడుదొడుకులు తప్పవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# పాత తరం తప్పుకుని.. కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి

**హైదరాబాద్,**

పాత తరం క్రమంగా తప్పుకోవాలని, కొత్త తరం బాధ్యతలను స్వీకరించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నాగపూర్ లో జరిగిన 'అడ్వాంటేజ్ విదర్భ ఆధ్యోగిక్ మహోత్సవ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... అడ్వాంటేజ్ విదర్భ ఇనిషియేటివ్ లో ఆశిష్ కాలే కీలక పాత్రను పోషిస్తున్నారని కొని యాడారు. ఆశిష్ తండ్రి తన స్నేహితుడని... కొత్త తరానికి అవకాశం కల్పిస్తూ తాము క్రమంగా బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిన సమయం ఆసన్నమయిందని చెప్పారు. వాహనం బాగా నడుస్తున్నప్పుడే కొత్త తరానికి బాధ్యతలను అప్పగించాలని అన్నారు. బాధ్యతల నుంచి పాత తరం తప్పుకుని కొత్త పనుల్లో నిమగ్నమవ్వాలని చెప్పారు.విదర్భ ప్రాంతంలో ఎంతో మంది గొప్ప వ్యాపారవేత్తలు ఉన్నారని గడ్కరీ తెలిపారు. మన దేశ పారిశ్రామిక పటంలో విదర్భకు గొప్ప స్థానం కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఇండస్ట్రీ, అగ్రికల్చర్, అలైడ్ సెక్టార్లు, సర్వీస్ సెక్టార్? ల మధ్య సమతుల్యత ఉన్నప్పుడే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# భారత్‌పై మరోసారి అక్కసు వెళ్లగక్కిన ట్రంప్ అడ్వైజర్ నవారో

**ఇండియాలో ఏఐ సేవల కోసం అమెరికన్లు డబ్బు చెల్లిస్తున్నారని ఆరోపణ**

**ఏఐ డేటా సెంటర్ల వల్ల అమెరికాలో కరెంట్ చార్జీలు పెరిగాయని విమర్శ**

**ఆయా కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడి**

**హైదరాబాద్,**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు పీటర్ నవారో మరోసారి భారత్ పై అక్కసు వెళ్లగక్కారు. భారతీయులు ఉచితంగా పొందుతున్న ఏఐ సేవలకు అమెరికన్లు మూల్యం చెల్లించాల్సి వస్తోందని ఆయన ఆరోపించారు. చాట్ జీపీటీ వంటి ఏఐ కంపెనీలు అమెరికాలో తమ డేటా సెంటర్లు నెలకొల్పి భారత్, చైనా వంటి దేశాల్లో సేవలందిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.ఈ కంపెనీల డేటా సెంటర్ల వల్ల అమెరికాలో విద్యుత్ చార్జీలు పెరిగిపోతున్నాయని, దీంతో అమెరికన్లపై ఆర్థిక భారం పడుతోందని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై ట్రంప్ ప్రభుత్వం దృష్టి సారించిందని, త్వరలో ఆయా కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోనుందని పీటర్ నవారో తెలిపారు. ఇటీవల ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.